ఆలయాల్లో కార్తీక సందడి



కీసరగుట్ట ఆలయంలో కార్తికదీపాలను వెలిగిస్తున్న ఎమ్మెల్యే మల్లారెడ్డి కుటుంబీకులు

కీసరగుట్ట గర్భాలయంలో స్వామివారికి మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం చేస్తున్న ఆలయ చైర్మన్ నాగలింగంశర్మ, వంశపారంపర్య ధర్మకర్తలు

ఏదులాబాద్ లోని శివాలయంలో అలంకరించిన శివలింగం

నేరేడ్‌మెట్‌లోని శ్రీఅన్నపూర్ణ సహిత కాశీ విశ్వనాథ్ ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

కీసర, నవంబర్ 11: కార్తీకమాసోత్సవంలో భాగంగా కీసరగుట్ట శ్రీ భవానీ రామలింగేశ్వరుడికి వేదపండితుల మంత్రోచ్ఛరణల మధ్య సోమవారం మహాన్యాస పూర్వక రుద్రాభిషేకాన్ని నిర్వహించారు. స్వామివారికి పంచామృతంతో ప్రత్యేక అభిషేకాలను నిర్వహించుకున్నారు.వివిధ ప్రాంతాల నుంచి భక్తులు విచ్చేసి స్వామివారి సేవలో గడిపారు.

స్వామి సేవలో ఎమ్మెల్యే మల్లారెడ్డి

కీసరగుట్ట శ్రీ భవానీ రామలింగేశ్వరస్వామిని సోమవారం ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి కుటుంబసమేతంగా దర్శించుకున్నారు. ఆలయ చైర్మన్ నాగలింగంశర్మ, ఆలయ కార్యనిర్వాహణాధికారి సుధాకర్‌రెడ్డి, వేదపండితులు కలిసి ఎమ్మెల్యేకు పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికి ఆలయంలోకి ఆహ్వానించారు. ఎమ్మెల్యేతో పాటు వారి కుటుంబీకులు కార్తీకదీపాలను వెలిగించి మొక్కులను తీర్చుకున్నారు. అనంతరం మల్లారెడ్డిని ఆలయ చైర్మన్, ఈఓలు శాలువాతో సత్కరించి స్వామివారి ప్రసాదాన్ని అందించి వేదపండితుల చేత ఆశీర్వచనం అందజేశారు. అదేవిధగా జవహర్‌నగర్ మాజీ మేయర్ మేకల కావ్య ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు సుధాకర్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ వెంకటేశ్, మాజీ సర్పంచ్ మాధురి వెంకటేశ్, వెంకటేశ్ ముదిరాజ్, నాయకులు భాస్కర్‌యాదవ్,మల్లారెడ్డి,శ్రీధర్‌రెడ్డి,దమ్మాయిగూడ చైర్మపర్సన్ ప్రణీత, జవహర్‌నగర్ బీఆర్ఎస్ యువజన విభాగం అధ్యక్షుడు భార్గవ్‌రామ్, ప్రవీణ్, భక్తులు పాల్గొన్నారు.

ఆలయాల అభివృద్ధికి కృషి చేస్తాం

మల్కాజిగిరి: ఆలయ అభివృద్ధికి కృషి చేస్తామని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. సోమవారం కార్తీక మాసం రెండో సోమవారం సందర్భంగా నేరేడ్‌మెట్‌లోని శ్రీ అన్నపూర్ణ సహిత కాశీ విశ్వనాథ్ ఆలయంలో ఎమ్మెల్యే పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ఆలయ రాజగోపురాన్ని నిర్మించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు వెంకట్రావు, రమేష్, రాజారం, రాజు, వేదవ్రత్ సత్యనారాయణ, కృష్ణ, శివకుమార్, మాజీ కార్పొరేటర్ జగదీష్‌గౌడ్, ఉపేందర్‌రెడ్డి, రాముయాదవ్, జనార్దన్, శ్రీనివాస్, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఘట్‌కేసర్ రూరల్: కార్తీక సోమవారం సందర్భంగా ఘట్‌కేసర్ మున్సిపాలిటీ పరిధిలోని ఘట్‌కేసర్, ఎన్ఎఫ్‌సీనగర్, శివారెడ్డిగూడ, అవుషాపూర్, అంకుషాపూర్, ఏదులాబాద్ లోని శివాలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఏదులాబాద్‌లోని శ్రీ భ్రమరాంబిక సమేత మల్లిఖార్జున స్వామి ఆలయంలో శివలింగాన్ని ప్రత్యేకంగా అలంకించి పూజలు చేశారు. మహిళలు ఉపవాస దీక్షలు చేపట్టి స్వామి వారికి ప్రత్యేక పూజలు చేసి దీక్ష విరమించారు. భక్తులకు అన్నదానంచ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు శంకరప్ప, ఓంప్రకాష్, చెన్నప్ప, ప్రదీప్, నరేష్, ఆలయ పూజారి శ్యామ్‌కుమార్ శర్మ భక్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

ఘట్‌కేసర్: కార్తీక మాసం రెండో సోమవారం కావడం తో పోచారం మున్సిపాలిటీ పరిధిలోని స్ఫటిక లింగేశ్వర స్వామి, నారపల్లి ఆంజనేయ స్వామి,అన్నోజిగూడలోని పోచమ్మ ఆలయం,అయ్యప్ప ఆలయాల్లో భక్తులు శివలింగాలకు ప్రత్యేక పూజలు చేసి కార్తీక దీపాలు వెలిగించారు.

ఆలయాల దర్శనానికి ఆర్టీసీ ప్రత్యేక బస్సులు

చెంగిచెర్ల డిపో మేనేజర్ కే.కవిత

ఘట్‌కేసర్ రూరల్, నవంబర్ 11: కార్తీక మాసం సందర్భంగా ప్రసిద్ధ ఆలయాల సందర్శనకు ఆర్టీసీ చెంగిచెర్ల డిపో నుంచి ప్రత్యేక బస్సులను నడుపుతున్నట్లు ఆర్టీసీ చెంగిచెర్ల డిపో మేనేజర్ కే.కవిత తెలిపారు. ఘట్‌కేసర్ పట్టణంలోని ఆర్టీసీ బస్ స్టేషన్ లో సోమవారం ఆమె మాట్లాడుతూ కార్తీక మాసాన్ని పురస్కరించుకుని దివ్యదర్శిని టూరిజం ప్యాకేజీ ద్వారా ఆర్టీసీ ప్రత్యేక బస్సులను నడుపుతున్నట్లు చెప్పారు. చెంగిచెర్ల ఆర్టీసీ డిపో నుంచి ప్రతి శని, ఆదివారాలతో పాటు భక్తులు కోరితే సోమవారం కూడా ప్రత్యేక బస్సులు నడపనున్నట్లు చెప్పారు. 35 మందికి పైగా భక్తులు ఉంటే వారు కోరిన చోటు నుంచి బస్సు సౌకర్యం కల్పిస్తామన్నారు. ఉదయం 7గంటలకు చెంగిచెర్ల నుంచి బస్సు బయలు దేరి ఉప్పల్ రింగ్ రోడ్డు నుంచి ఘట్‌కేసర్ మీదుగా చీరాల లక్ష్మీనర్సింహస్వామి,కీసరగుట్ట,రత్నాలయం, బద్రీనాథ్,వర్గల్ సరస్వతి, కొమురవెల్లి మల్లన్న, కొండ పోచమ్మ ఆలయాలను దర్శించుకుని తిరిగి రాత్రి 8 గంటలకు చెంగిచెర్లకు చేరుకుంటుందని చెప్పారు. దివ్యదర్శిని ప్రత్యేక బస్సులో పెద్దలకు రూ.500, పిల్లలకు రూ.300 ఉంటుందని చెప్పారు. భక్తుల సౌకర్యార్థం ఆర్టీసీ కల్పిస్తున్న ఈ సదావకాశాన్ని భక్తులు వినియోగించుకోవాలని ఆమె కోరారు. వివరాలకు టీజీఎస్ఆర్‌టీసీబస్.ఇన్ వెబ్‌సైట్‌లో టూరిజం ప్యాకేజీనందు ఆన్‌లైన్ టికెట్లు బుక్ చేసుకోవచ్చని చెప్పారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

బోడుప్పల్, నవంబర్11: బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి12వ డివిజన్‌ను ఆదర్శడివిజన్‌గా తీర్చిదిద్దడమే తన ప్రధాన లక్ష్యమని కార్పొరేటర్ బొమ్మక్ కల్యాణ్‌కుమార్ తెలిపారు. సోమవారం డివిజన్ పరిధిలోని రాజీవ్‌నగర్ ఫేస్-2కాలనీలో సీసీరోడ్డు పనులను ఆయన స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. కాలనీలో అపరిష్కృతంగా ఉన్న పనులను దశలవారీగా పరిష్కరించనున్నట్లు ఆయన వెల్లడించారు.కార్యక్రమంలో కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

కుటుంబ కలహాలతో వ్యక్తి ఆత్మహత్య

మేడ్చల్, నవంబరు 11: కుటుంబ కలహాలతో వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన మేడ్చల్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని సోమారంలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం...మేడ్చల్ మండల పరిధిలోని సోమారం గ్రామానికి చెందిన కుమార్(34) కూలి పనులు చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. ఆదివారం రాత్రి కుమార్ భార్య మేఘనతో గొడవ పడ్డాడు. దీంతో ఆమె తన కుమారుడితో కలిసి ఇంటి బయట పడకుంది. సోమవారం ఉదయం ఇంట్లోకి వెళ్లి చూడగా కుమార్ ఫ్యాన్‌కు చీరతో ఉరేసుకుని కన్పించాడు. తల్లి పెంటమ్మ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు.

హైమాస్ట్ లైట్లు ప్రారంభం

మేడ్చల్, నవంబరు 11 : మేడ్చల్ మున్సిపాలిటీ పరిధిలోని 14వ వార్డులో ఏర్పాటు చేసిన హైమాస్ట్ లైట్లను చైర్‌పర్సన్ మర్రి దీపికానర్సింహారెడ్డి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మౌలిక వసతుల కల్పనలో భాగంగా 14వ వార్డులో హైమాస్ట్ లైట్లను ఏర్పాటు చేశామన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ శ్రీనివాస్ రెడ్డి, కమిషనర్ నాగిరెడ్డి, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

ఘట్‌కేసర్,నవంబర్11: నారపల్లి విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో ఈనెల 12న విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు ఏఈ వి.ప్రదీప్ కుమార్ తెలిపారు.సంస్కృతీటౌన్‌షిప్ ఫీడర్ పరిధిలో ఉదయం 11 నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఆర్‌జీకే కాలనీ,ఆర్ఎన్ ఆర్ హైట్స్, మయూరి డెవలపర్స్,సాయినగర్,అన్నోజిగూడ, సూర్యనగర్ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదని తెలిపారు.

నర్సింహనగర్ ఫీడర్ పరిధిలో..

మల్లాపూర్: మల్లాపూర్‌లోని పలు కాలనీల్లో మంగళవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ఏఈ ఒక ప్రకటనలో తెలిపారు. 11కేవీ నర్సింహనగర్ ఫీడర్ పరిధిలోని నర్సింహనగర్, శివహోటల్, అన్నపూర్ణకాలనీ, ఎస్.ఎస్.నగర్, మీర్‌పేట్, సాయిగార్డెన్ ప్రాంతాల్లో విద్యుత్ నిలిపివేస్తామని, వినియోగదారులు సహకరించాలని కోరారు.

శామీర్‌పేట పరిధిలో..

శామీర్‌పేట: శామీర్‌పేట విద్యుత్ సబ్ స్టేషన్ పరిధి 33/11 కేవీ దేవరయాంజాల్ సబ్ స్టేషన్ పరిధిలోని 11కేవీ డీఎంసీ ఫీడర్‌లో మంగళవారం ఉదయం 10:30 నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఈటల రాజేందర్ ఇల్లు, డీఎంసీ వాటర్ ప్లాంట్, గోదాములు, అరికలగూడెం ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ రాఘవేందర్‌రావు తెలిపారు.

నాగారంలో..

మేడ్చల్ కలెక్టరేట్: నాగారం విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలోని 11 కేవీ సాయిబాబా టెంపుల్ ఫీడర్ పరిధిలోని సాయిబాబా కాలనీ, ఈస్ట్‌గాంధీనగర్, ప్రశాంత్ నగర్, సాయిధరణి కాలనీ, రాజ్‌సుఖ్ నగర్, సాయి మహిమకాలనీ, నేతాజీనగర్, హనుమకొండ కాలనీ, ఈస్ట్ హనుమాన్‌నగర్, గౌరి ఎన్‌క్లేవ్, తదితర కాలనీల్లో ఉదయం 11నుంచి సాయంత్రం 4.30 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని ఏఈ రాజేంద్ర ప్రసాద్ తెలిపారు.

గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీలో..

మేడ్చల్ రూరల్: గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీలోని సబ్‌స్టేషన్ పరిధిలోని నైబర్‌హుడ్ ఫీడర్ పరిధిలో మంగళవారం ఉదయం 11నుంచి సాయంత్రం 4గంటల వరకు లక్ష్మీనగర్, మైనిరెడ్డి నగర్, ట్రిడెంట్ అపార్ట్‌మెంట్, ఊర్జిత విల్లాజ్, నైబర్‌హుడ్ విల్లాస్, ఏజీ సైట్ ప్రాంతాల్లో కరెంట్ ఉండదని ఏఈ విజయ్‌కుమార్ తెలిపారు.

మేడ్చల్ పట్టణంలో..

మేడ్చల్ : మేడ్చల్ పట్టణంలోని సాయిబానగర్, ఎయిర్‌ఫోర్స్ కాలనీ, వీకర్ సెక్షన్, స్టేషన్ రోడ్, సరస్వతీనగర్, సత్యనగర్, గిర్మాపూర్ రోడ్, మెట్రో లైన్ మార్క్ ప్రాంతాలకు ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని పట్టణ ఏఈ రాంబాబు ఒక ప్రకటనలో తెలిపారు.

అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలి

జోనల్ కమిషనర్ రవికిరణ్‌కు వినతి పత్రం అందిస్తున్న కార్పొరేటర్ రాజ్యలక్ష్మి

నేరేడ్‌మెట్, నవంబర్ 11: జోనల్ కమిషనర్ రవి కిరణ్‌ను వినాయకనగర్ డివిజన్ కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి సోమవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ మేరకు డివిజన్ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ డివిజన్ పరిధిలోని సూర్యనగర్ తదితర కాలనీలలో రోడ్లు, కరెంట్ స్తంభాలు, వీధిదీపాలు, సంక్షేమ సంఘం భవనాల సమస్య పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. డివిజన్ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని కార్పొరేటర్ కమిషనర్‌కు విజ్ఞప్తి చేశారు.జోనల్ కమిషనర్ రవికిరణ్ సానుకూలంగా స్పందించి సమస్యల పరిష్కారానికి కృషి తెలిపారు.

ప్రజలకు మౌలిక వసతులు కల్పిస్తాం..

మౌలాలి డివిజన్ అండాళ్‌నగర్ డ్రైనేజీ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

మల్కాజిగిరి, నవంబర్ 11: ప్రజలకు మౌలిక వసతులు కల్పిస్తామని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు.సోమవారం మౌలాలి డివిజన్ అండాళ్‌నగర్‌లో రూ.20లక్షలతో యూజీడీ, మహాత్మాగాంధీనగర్ శ్మశాన వాటికలో రూ.17లక్షలతో అభివృద్ధిపనులకు ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి శంకుస్థాప చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ సునీతశేఖర్ యాదవ్, మాజీ కార్పొరేటర్ జగదీష్‌గౌడ్, అమీనుద్దిన్, వెంకన్న, రాముయాదవ్, భాగ్యనందరావు, ఉస్మాన్, సంతోష్ నాయుడు, సాధిక్, వంశీముదిరాజ్, సందీప్, ఆదినారాయణ, శ్రీనివాస్ పాల్గొన్నారు.

జర్నలిస్ట్‌లకు అండగా ఉంటాం

జర్నలిస్ట్‌లకు అండగా ఉంటామని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. సోమవారం మల్కాజిగిరి సఫిల్‌గూడలో జరిగిన ప్రమాదంలో గాయపడిన జర్నలిస్ట్ లక్ష్మారెడ్డికి దుండిగల్‌లోని అరుంధతి దవాఖానలో ఉచితంగా చికిత్స అందిస్తున్నట్లు ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి తెలిపారు.

దివ్యాంగుల సమస్యలను పరిష్కరించాలి

దివ్యాంగుల సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

కాప్రా, నవంబర్ 11: దివ్యాంగులకు ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం కాప్రా పట్టణ దివ్యాంగుల సమాఖ్య ఆధ్వర్యంలో జీహెచ్ఎంసీ కాప్రాసర్కిల్ కార్యాలయం నుంచి ఈసీఐఎల్ చౌరస్తావరకు దివ్యాంగుల సమస్యల పరిష్కారం కోసం నిర్వహించిన ర్యాలీలో వారికి మద్దతుగా ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ర్యాలీలో దివ్యాంగులతో కలిసి ఫ్లకార్డులు పట్టుకొని వారి సమస్యలు తీర్చాలని డిమాండ్ చేశారు. దివ్యాంగులకు కొత్త పింఛన్లు మంజూరు చేయాలని, అలాగే మెట్రోల్లో దివ్యాంగుల పాసుల అనుమతించాలన్నారు. ఈ కార్యక్రమంలో మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ దేవేందర్‌రెడ్డి, మీర్‌పేట్ హెచ్‌బికాలనీ డివిజన్ కార్పొరేటర్ ప్రభుదాస్, దివ్యాంగుల సమాఖ్య ప్రతినిధులు బాబు, జానీ, కుంటి అంజి, లక్ష్మి, చంద్రశేఖర్, పాండు నాయక్, నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

మౌలానా అబుల్ కలాం ఆజాద్‌కు నివాళి

శామీర్‌పేట, నవంబర్ 11: భారత తొలి విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి సందర్భంగా మూడుచింతలపల్లి మండలం జగ్గంగూడలోని రాష్ట్ర మైనార్టీ గురుకుల పాఠశాలలో సోమవారం మైనార్టీస్ డే, జాతీయ విద్యా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మేడ్చల్ జిల్లా మైనార్టీ వెల్ఫేర్ అధికారి వీణా కంటే, ఏఎంసీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింలుయాదవ్ తదితరులు ఆజాద్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనార్టీ హజ్ కమిటీ సభ్యుడు ముజీబుద్దిన్, ప్రిన్సిపాల్ ఎం.కృష్ణ, మాజీ ఎంపీటీసీలు రవీందర్ రెడ్డి, అఖిలేష్‌రెడ్డి, బస్వారెడ్డి, రవీందర్‌యాదవ్, శశిధర్‌రెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, జాఫర్, యూసఫ్, జైశ్వంత్‌రెడ్డి, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

బోడుప్పల్: జాతీయ విద్యా దినోత్సవ వేడుకలు బోడుప్పల్‌లోని తెలంగాణ మైనార్టీ బాలికల గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ అరుంధతి ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా జరిగాయి. కార్యక్రమంలో మహ్మద్ షాఫీద్, ఆలీమ్ సాహెబ్, అమిరుల్ హాక్‌సాహెబ్, గులామ్ రసూల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మేడ్చల్: గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ కండ్లకోయలోని సీఎంఆర్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాలలో సోమవారం జాతీయ విద్యా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా భారతదేశం మొదటి విద్యా మంత్రిగా పని చేసిన అబుల్ కలాం ఆజాద్‌ను దేశానికి చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో కాకతీయ విశ్వ విద్యాలయం రిటైర్డ్ ప్రొఫెసర్ డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి, సీఎంఆర్ కార్యదర్శి గోపాల్ రెడ్డి, సీఈవో అభివనవ్ రెడ్డి, ప్రిన్సిపాల్ వీఏ నారాయణ, అధ్యాపకులు రవికుమార్, నాగరాజునాయక్, ఎన్ఎస్ఎస్ వలంటీర్లు పాల్గొన్నారు.

నేరేడ్‌మెట్: క్రీడలు జాతీయ సమైక్యతాభావాన్ని పెంచుతాయని గౌతంనగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునిత రాముయాదవ్ అన్నారు. సోమవారం డివిజన్ పరిధి మధుసూదన్‌నగర్‌లోని సెంట్ మార్టిన్స్ పాఠశాలలో స్పోర్ట్స్‌మీట్ కార్యక్రమానికి హాజరై ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి మర్రి లక్ష్మారెడ్డి, చంద్రశేఖర్ యాదవ్, జై కిషన్ యాదవ్, స్కూల్ ప్రిన్సిపాల్ సుధ హరికృష్ణన్ ,బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న జిల్లా మైనార్టీ వెల్ఫేర్ అధికారి వీణా కంటే

బాడీ బిల్డింగ్‌లో యువత రాణించాలి

విజేతలకు ట్రోఫీని అందజేస్తున్న ఆర్గనైజింగ్ కమిటీ చైర్మన్ డాక్టర్ నరసింహన్ కన్నన్

మల్కాజ్‌గిరి,నవంబర్11: బాడీ బిల్డింగ్‌లో యువత రాణించాలని అంతర్జాతీయ పవర్ లిఫ్టర్ సుకన్య బాయి అన్నారు. సోమవారం అల్వాల్‌లో తెలంగాణ అమేచ్చూర్ బాడీ బిల్డర్స్ అండ్ ఫిట్‌నెస్ అసోసియేషన్ హైదరాబాద్ 38వ మిస్టర్ అండ్ మిస్ సౌత్ ఇండియా 2024 ఛాంపియన్‌షిప్ పోటీలు నిర్వహించారు. విజేతలుగా తెలంగాణ ఛాంపియన్ షిప్‌గా అమర్ దీప్ రాయ్, పురుషుల ఫిజిక్‌లో తెలంగాణకు చెందిన తహ ఖాన్ టైటిల్ గెలుచుకున్నాడు. మహిళల విభాగంలో అశ్విని, ఫిజికల్ ఛాలెంజ్‌లో తమిళనాడుకు చెందిన శివ, మాస్టర్స్‌లో మహ్మద్ షముద్దీన్ టైటిల్ గెలుచుకున్నారు. అనంతరం విజేతలకు ఆర్గనైజింగ్ కమిటీ చైర్మన్ కంటోన్మెంట్ సీనియర్ నాయకులు డాక్టర్ నరసింహన్ కన్నన్ ట్రోఫీ, అవార్డులు అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు బెన్నీ ఫ్రాన్సిస్(సిబ్బా), ప్రధాన కార్యదర్శి గురునాథన్, ఆర్గనైజింగ్ సెక్రటరీ సలీం, ఉపాధ్యక్షుడు(టాబ్‌ఫా) డాక్టర్ నవీన్ రాజ్, కార్యదర్శి జార్జీ ఫ్రాన్సిస్ తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ పనులను పూర్తి చేయాలి

డీఈ, ఏఈలను సన్మానిస్తున్న కార్పొరేటర్ శాంతి సాయిజన్‌శేఖర్

ఉప్పల్ నవంబర్ 11: నూతనంగా బాధ్యతలు స్వీకరించిన డీఈ బాలకృష్ణ, ఏఈ కీర్తిలను సోమవారం కార్పొరేటర్ శాంతి సాయిజన్ శేఖర్ కలిసి సత్కరించి పలు అభివృద్ధి పనులపై చర్చించారు. డివిజన్ పరిధిలోని అంబేద్కర్ విగ్రహం వద్ద పాత బ్రిడ్జి స్థానంలో మంజూరైన రూ.94 లక్షలతో నూతన బ్రిడ్జి నిర్మాణ పనులను త్వరలోనే ప్రారంభించాలన్నారు. అదే విధంగా అంబేద్కర్‌నగర్, కార్తీకేయనగర్ మధ్యలో పోచమ్మ ఆలయం వద్ద పాత బ్రిడ్జి స్థానంలో నూతన బ్రిడ్జి నిర్మాణానికి రూ. 64 లక్షల నిధులు మంజూరై 3 సంవత్సరాలు కావస్తున్నదని ఆ పనులను త్వరగా మొదలు పెట్టాలని డీఈకి సూచించారు. సరస్వతినగర్ కాలనీలోని పార్కు అభివృద్ధి కోసం రూ.16 లక్షలు మంజూరు అయ్యాయని వాటిని సైతం పూర్తి చేయాలన్నారు. అలాగే రైతు బజార్లో మల్టీ పర్పస్ ఫంక్షన్‌హాల్ నిర్మాణం, ఎర్రకుంటలోని హిందూ శ్మశాన వాటికను వైకుంఠధామంగా తీర్చి దిద్దాలని, రోడ్ల పరిస్థితులపై అధికారులకు వివరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు సాయిజన్‌శేఖర్, వర్క్ ఇన్‌స్పెక్టర్ విజయ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

సర్కారు భూముల రక్షణే ధ్యేయం

జవహర్‌నగర్, నవంబర్11:సర్కారు భూముల రక్షణే ధ్యేయంగా పనిచేస్తున్నామని కాప్రా తహసీల్దార్ సుచరిత అన్నారు. జవహర్‌నగర్ కార్పొరేషన్‌లోని ప్రభుత్వ భూముల్లో అక్రమంగా నిర్మించిన కట్టడాలను తహసీల్దార్ ఆధ్వర్యంలో సోమవారం రెవెన్యూ సిబ్బంది కూల్చివేతలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూఇన్‌స్పెక్టర్లు రమేష్, వీరేంద్రసాయి, సిబ్బంది రవి, సాయిలు పాల్గొన్నారు.

అక్రమ కట్టడాలను జేసీబీతో కూల్చివేస్తున్న దృశ్యం

నాణ్యమైన విద్యతో సుస్థిర అభివృద్ధి

సదస్సు ప్రొసిడింగ్ బుక్‌ను ఆవిష్కరిస్తున్న కళాశాల కార్యదర్శి త్రిశూల్ రెడ్డి, ప్రిన్సిపాల్ లోకనాథం, అధ్యాపకులు

మేడ్చల్, నవంబరు 11 : సుస్థిర అభివృద్ధికి నాణ్యమైన విద్య అవసరమని నర్సింహారెడ్డి కళాశాల చైర్మన్ జక్కుల నర్సింహారెడ్డి అన్నారు. గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ మైసమ్మగూడలోని నర్సింహారెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో 'రీసెంట్ ట్రెండ్స్ ఇన్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ, మేనేజ్‌మెంట్ అండ్ సైన్సెస్' అనే అంశంపై సోమవారం సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాణ్యమైన విద్యను అందిస్తే నూతన ఆవిష్కరణలు పెరుగుతాయన్నారు. జాతీయ స్థాయిలో విద్యా ప్రమాణాలకు పెంచడానికి, ఆవిష్కరణలకు జాతీయ స్థాయి సదస్సులు దోహదం చేస్తాయన్నారు. కళాశాల కార్యదర్శి త్రిశూల్ రెడ్డి మాట్లాడుతూ సదస్సులను ప్రోత్సహించడం ద్వారా విద్యార్థులకు పరిశోధన, ఆవిష్కరణ మార్గాలను సుగమం చేస్తుందన్నారు. డిగ్రీ, పీజీ, రిసెర్చ్ స్కాలర్లు, అధ్యాపకులు వారి వారి రంగాల్లో వినూత్న ఆలోచనలు, నూతన ఆవిష్కరణలను ప్రోత్సహిస్తుందన్నారు. సదస్సుకు పలు రాష్ట్రాల్లోని 60కి పైగా కళాశాలల విద్యార్థులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ మోహన్, కోశాధికారి త్రిలోక్‌రెడ్డి, ప్రిన్సిపాల్ లోకనాథం, వైస్ ప్రిన్సిపాల్ ప్రిన్సిపాల్ పురుషోత్తం ప్రసాద్, సమన్వయకర్తలు డాక్టర్ శశికళ, దిలీప్ రెడ్డి, నీలం పవిత్ర తదితరులు పాల్గొన్నారు.

యువకుడి ఆత్మహత్య

ఘట్‌కేసర్ రూరల్, నవంబర్ 11: అనుమానాస్పద స్థితిలో యువకుడు ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన ఘట్‌కేసర్ పోలీసు స్టేషన్ పరిధి బాలాజీనగర్‌లో జరిగింది. ఇన్‌స్పెక్టర్ పరశురాం కథనం ప్రకారం..ఘట్‌కేసర్ మున్సిపాలిటీ పరిధి బాలాజీనగర్ గీత మందిర్ సమీపంలో నివాసం ఉంటున్న కనుకూర్తి సుభాష్(23) పాలిటెక్నిక్ ఫెయిల్ అయి ఓ ప్రైవేట్ కంపెనీలో ఉద్యోగం చేస్తున్నాడు. కొంత కాలంగా డిప్రెషన్‌తో ఒంటరిగా ఉంటున్నాడు. సోమవారం ఇంట్లో ఫ్యాన్‌కు ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. గమనించిన కుటుంబ సభ్యులు ప్రభుత్వ దవాఖానకు తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం నగరంలోని గాంధీకి తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్లు పోలీసులు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

మేడ్చల్, నవంబరు 11: రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన సంఘటన మేడ్చల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. సీఐ సత్యనారాయణ కథనం ప్రకారం...ఆంధ్రప్రదేశ్‌లోని నెల్లూర్ జిల్లా దువ్వూర్‌కు చెందిన కిశోర్‌రెడ్డి(40) కుటుంబం 20 ఏండ